నవరత్న పథకాలు దేశానికే ఆదర్శం

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి
- ఇంటింటా ఆత్మీయ స్వాగతం


ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం


రేణిగుంట బుగ్గవీధిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేయడమే నిదర్శనమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం రేణిగుంట పట్టణం బుగ్గవీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి పథకాల లబ్ధిపై ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. ప్రతి ఇంటా ఆయనను ప్రజలు సాదరంగా ఆహ్వానించి జగనన్న పాలనలో పథకాలు నేరుగా ఇంటికే చేరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి రాజకీయ సిఫార్సులు లేకుండా నేరుగా వలంటీర్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడూ ఇన్ని పథకాలు లేవని, పథకాల లబ్ధి కూడా నేరుగా మహిళల ఖాతాలకే జమ అవుతోందని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా, మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత తమదని మహిళలు ఆయనకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతిక కారణాల చేత పథకాల లబ్ధి అందకుండా ఉంటే దరఖాస్తు చేసుకుంటే లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. సీఎం జగనన్న విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారని, ప్రతిపక్షాలు అన్నీ కలిసి కుట్రలు చేసినా జగనన్న ప్రభంజనం ముందు కొట్టుకుపోతాయన్నారు. అన్ని వర్గాల మద్దతు జగనన్నకు నిండుగా ఉందని స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వానికి లభిస్తున్న ఆదరణే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, మండల నాయకులు జువ్వల దయాకర్‌రెడ్డి, మన్యం శ్రీనివాసులు రెడ్డి, యోగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్ నగేషం, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, రసూల్, ఇరానీ ఖాదర్, షబ్బీర్ అహ్మద్, రిజ్వాన్, మల్లిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వెంకటసుబ్బమ్మ, ఆనందరావు, సోలా మల్లికార్జున రెడ్డి, శ్రావణి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేను పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. మహిళలు కర్పూర హారతులు పట్టారు. డప్పు,వాయిద్యాలు, భారీ బాణ సంచా పేలుళ్ల సందడి నడుమ ఘన స్వాగతం పలికారు.

అభివృద్ధి కావాలంటే జగనన్నే రావాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- ఇంటింటికి వెళ్లి పథకాల లబ్ధిని వివరించాలి
- ఎమ్మెల్యే ఆదిమూలం దిశా నిర్దేశం


హాజరైన పార్టీ శ్రేణులు, గృహసారథులు, కన్వీనర్లు

నారాయణవనం: రాష్ట్రంలో అన్ని రంగాలు అభివృద్ధి పథంలో పరుగులు తీయాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో సారి సీఎం కావాల్సిన అవసరం ఉందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం స్థానిక సారకాయలస్వామి కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సారకాయలు అధ్యక్షతన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ శ్రేణులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ 75 ఏళ్లలో జరగని అభివృద్ధి జగనన్న నేతృత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసి చూపిందని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని అందిస్తూ, గ్రామాలలో మౌలిక వసతులతో పాటు ఇంటి వద్దకే వైద్యాన్ని, ప్రభుత్వ సేవలు, రేషన్, పింఛన్లను అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. పాలనా వికేంద్రీకరణ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పారదర్శక సేవలను అర్హులందరికీ అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి జరిగిన అభివృద్ధిని, అందిన సంక్షేమాన్ని జగనన్నకు మద్దతుగా నిలిచేలా వివరించాలన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లలు, అధికారులతో కలిసి నెల రోజుల పాటు నిర్వహించే గడప గడపకు సందర్శన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పచ్చమీడియా అవాస్తవాలను వివరించాలి

పార్టీ నాయకులు సుదర్శనరెడ్డి మాట్లాడుతూ స్కిల్ స్కాంలో చంద్రబాబును రిమాండ్‌కు పంపితే ఒక్కరు కూడా ధైర్యంగా బయటకురాని పచ్చ నాయకులను నమ్ముకుంటే ఒరిగేది ఉండదని ప్రతి ఒక్కరికీ వివరించాలని అన్నారు. పచ్చమీడియా రాతలను నమ్మి మోసపోకుండా ప్రతి ఒక్కరిలో జగనన్నపై నమ్మకాన్ని పెంచే దిశగా అందరూ పనిచేయాలని తెలిపారు. నాయకుడు ఏకాంబరం మాట్లాడుతూ 2009 ఎన్నికల్లో టీడీపీకి మండలం నుంచి మంచి మెజారిటీ వస్తే ఎమ్మెల్యేగా హేమలత మండల వాసులకు కృతజ్ఞతలు కూడా చెప్పలేదని అన్నారు. ఈరోజు ఆమె తన కుమార్తె హెలెన్‌కు మద్దతుగా మండలానికి ఎలా వస్తుందని ప్రశ్నించారు. జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన సత్యవేడు ప్రాంతంలో ఎమ్మెల్యే ఆదిమూలం రికార్డు స్థాయిలో అభివృద్ధిని చేసి చూపారని పేర్కొన్నారు. అనంతరం కోనేటి బాబు శిక్షణ ఇచ్చారు. పార్టీ నాయకులు అన్నాదొరై, చిన్నదొరై, మొహిద్దీన్, శివకుమార్, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముక్కంటి సారె సమర్పణ


సారె తీసుకెళుతున్న పాలకమండలి సభ్యులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం తరపున మంగళవారం చిట్టమూరు మండలం మల్లాం శ్రీవల్లీదేవసేన సమేత స్వయంభు సుబ్రహ్మణ్యస్వామివారికి ముక్కంటి సారెను సమర్పించారు. ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి దేవస్థానం తరపున సారె అందజేశారు. పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ఆదిమూలం పిచ్చాటూరు పర్యటన

పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలంలో బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె.వెంకటచలపతిరాజు తెలిపారు. ఉదయం 9 గంటలకు రామాపురం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పది గంటలకు చెంచు రాజుకండ్రిగలో రూ.46.80 లక్షలు నిధులతో కొత్తగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ రైతుభరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం 11 గంటలకు 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం ద్వారా సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు, గృహ సారథులకు శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, వలంటీర్లు, గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

చక్రపాణిరెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ


లక్ష్మమ్మకు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డిని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం మధ్యాహ్నం పరామర్శించారు. ఇటీవల చక్రపాణి రెడ్డి తల్లి లక్ష్మమ్మ మరణించిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం స్వగ్రామమైన కొప్పేడుకు వెళ్లి లక్ష్మమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, చక్రపాణి రెడ్డిని ఆదిమూలం పరామర్శించారు.

రోడ్లకు మరమ్మతులు



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాల గ్రామంలోని వీధుల్లోని గుంతలకు మట్టిని తోలి సర్పంచ్ రమణమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నలగోపాల్ రెడ్డి మరమ్మతులు చేపట్టారు. గ్రామంలోని వీధులు గుంతలుగా మారడంతో వర్షం పడితే నీరు రొచ్చురొచ్చుగా మారుతోంది. స్పందించిన సర్పంచ్ రమణమ్మ మట్టిని తోలి గుంతలను పూడ్చించారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

యూనిఫాం వితరణ


యూనిఫాం అందజేస్తున్న సర్పంచ్

పిచ్చాటూరు: పిచ్చాటూరు పంచాయతీ కార్మికులకు యూనిఫాం, సోప్పు, నూనెలను సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి వితరణగా అందజేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో వీటిని అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఏటా కార్మికులకు యూనిఫామ్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

శరవేగంగా నాడు-నేడు పనులు


కల్లివెట్టు హైస్కూల్‌లో భవన నిర్మాణ పనులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని 27 పాఠశాలల్లో నాడు-నేడు రెండవ విడత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మండలంలోని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల్లో నాడు-నేడు 2వ విడతలో భవన నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. మండలంలో నాడు-నేడు మొదటి విడతలో 27 పాఠశాలల్లో రూ.5 కోట్లతో పనులను పూర్తయ్యాయని ఎంఈఓ రవీంద్రనాథ్ తెలిపారు. అదేవిధంగా రెండో విడతలో రూ.6 కోట్లతో 22 పాఠశాలల్లో పనులు శరవేగంగా జరుగుతున్నాయని, నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు.


టైల్స్ వేస్తున్న కూలీలు

ఓటీఎస్ పట్టాల పంపిణీ


పట్టాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ షైనాజ్‌బీ

రేణిగుంట: మండలంలోని గురవరాజుపల్లెలో 37 మంది లబ్ధిదారులకు మంగళవారం సర్పంచ్ దేవరపల్లె షైనాజ్‌బీ ఓటీఎస్ పట్టాలను పంపిణీ చేశారు. అర్హులు సచివా లయంలో దరఖాస్తు చేసుకోగా, వీరందరికి ఇంటిపై సర్వహక్కులు కల్పిస్తూ ఓటీఎస్ పట్టాలను అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు దేవరపల్లి రహీం, శంకర్‌రెడ్డి, వార్డు సభ్యుడు రహంతుల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుడు సర్వే నంబర్లతో ఓటీఎస్


ఓటీఎస్ పత్రాలను చూపుతున్న లబ్ధిదారులు

బుచ్చినాయుడుకండ్రిగ: వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌లో తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేశారని పీవీ కండ్రిగ గ్రామానికి చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులు మంగళవారం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ గతంలో పక్కాగృహ పథకంలో ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకున్నామని, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌లో రూ 10 వేలు చెల్లించామని తెలిపారు. అయితే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో తప్పుడు సర్వే నంబర్లు వేసి రిజిస్ట్రేషన్ పత్రాలు ఇచ్చారని తెలిపారు. ఈ పత్రాలు తీసుకుని రుణం కోసం బ్యాంకు వెళ్లితే సర్వేనెంబర్లు తప్పుగా ఉన్నాయని, రుణం ఇవ్వటం కుదరని తెలిపారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సర్వే నెంబర్లను సరిచేయాలని కోరారు.

భూ ఆక్రమణ తొలగించాలని నిరసన


తహసీల్దారు కార్యాలయం వద్ద దళితుల ఆందోళన

ఏర్పేడు: ప్రభుత్వ భూముల ఆక్రమణను తొలగించాలని మండలంలోని పాగాలి పంచాయతీ కృష్ణంపల్లె దళితులు మంగళవారం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. దళితవాడ గ్రామకంఠం సర్వే నంబర్లు 140–1లో 0.86 సెంట్లు, 173–1లో 0.83 సెంట్లు, చెరువు కలుజు వద్ద సర్వేనంబరు 131–ఏలో 3.60 ఎకరాల ప్రభుత్వ భూములను గ్రామానికి చెందిన అగ్రకులాల వారు కొందరు ఆక్రమించినట్లు వివరించారు. భూములను సర్వే చేసి పరిరక్షించాలని ఆర్‌ఐ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

ఏర్పేడు: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం లభిస్తుందని బాపూజీ విద్యా సంస్థల డైరెక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని విక్రుతమాల బాపూజీ విద్యా సంస్థలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. శ్రీసంతాన సంపద వేంకటేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో చెత్తచెదారాలను తొలగించారు. ప్రధానోపాధ్యాయుడు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యుల విభాగం ప్రధాన కార్యదర్శిగా శంకరయ్య



శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ల విభాగం తిరుపతి జిల్లా కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా జిల్లా తూర్పు విభాగానికి ఎందిన ముప్పాల శంకరయ్యను నియమించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తనపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్యసేవలు తన వంతు అదిస్తానని తెలిపారు.

క్షౌరశాలలకు 150 యూనిట్లు ఉచితం


విద్యుత్ అధికారులకు జీఓ కాపీని అందిస్తున్న సంఘం నేతలు

పిచ్చాటూరు: క్షౌరవృత్తి శాలలకు 150 యూనిట్ల వరకు విద్యుత్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని సంఘం జిల్లా కన్వీనర్ సురేంద్ర తెలిపారు. మంగళవారం కీళపూడిలోని శ్రీవీరాంజనేయ ఆలయ ప్రాంగణంలో సంఘం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు ప్రభుత్వం ఆలయ కమిటీల్లో కూడా స్థానం కల్పించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. క్షౌరవృత్తి శాలలకు 150 యూనిట్ల వరకు విద్యుత్‌ను ప్రభుత్వం ఉచితంగా అందించడం హర్షణీయమని తెలిపారు. అనంతరం స్థానిక విద్యుత్ శాఖ సబ్ స్టేషన్‌కు చేరుకుని ప్రభుత్వం తమకు సబ్సిడీగా ప్రకటించిన 150 యూనిట్ల జీఓ కాపీని విద్యుత్ శాఖ అధికారులకు అందించారు.

నూతన కార్యవర్గం ఎంపిక

సత్యవేడు నియోజకవర్గ, పిచ్చాటూరు మండలానికి నూతన కార్యవర్గాన్ని జిల్లా కన్వీనర్ సురేంద్ర అధ్వర్యంలో మంగళవారం ఎంపిక చేశారు. నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడిగా టీజీ నాగరాజు, నియోజకవర్గ కన్వీనర్‌గా పరంధామన్, కో–కన్వీనర్‌గా శేఖర్‌ను ఎంపిక చేశారు. పిచ్చాటూరు మండల అధ్యక్షుడిగా చొక్కలింగం, ప్రధాన కార్యదర్శిగా దొరవేలు, కోశాధికారిగా వెంకటేశును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి యుగేంద్ర, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పరమశివం, రాష్ట్ర యు వజన కార్యదర్శి సురేంద్ర, నాయకులు భాస్కర య్య మునిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ఎంపిక


పాపానాయుడుపేట: ప్రజాప్రతినిధుల ప్రతిజ్ఞ


బీఎన్‌కండ్రిగ: మాట్లాడుతున్న వెంకటమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలో అభివృద్ధి పనుల ఎంపిక కోసం మంగళవారం సర్పంచ్ వెంకటమ్మ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీపీ మేకలసుబ్బలక్ష్మి పాల్గొన్నారు. ఉపసర్పంచ్ మునిరాజా, గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ, వార్డు మెంబర్లతో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. కాలువలు, సీసీరోడ్ల నిర్మాణలను చేపట్టాలని తీర్మానించారు. తాగు నీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, వీధుల్లో చెత్త చెదారం నిల్వ ఉండకుండా చూడాలని తీర్మానించారు. పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై వలంటీర్లు అవగాహన కల్పించాలన్నారు.

ఏర్పేడు మండలంలో..

మండలంలోని అన్ని పంచాయతీల్లో గ్రామాభివృద్ధి పనుల గుర్తింపుపై మంగళవారం గ్రామ సభలు జరిగాయి. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పంచాయతీల అభివృద్ధికి దోహదపడే పనులను గుర్తించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, మోహన ప్రియ, లలిత, గంగాధరం, సుబ్బమ్మ, మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు చెంగల్రాయులు, పంచాయతీ కార్యదర్శులు గోవిందయ్య, హరికృష్ణ, లోకముని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కమనీయం సుబ్రమణ్యేశ్వరస్వామి కల్యాణం



కల్యాణాన్ని జరిపిస్తున్న వేద పండితులు, హాజరైన భక్తులు

చిట్టమూరు : మల్లాం గ్రామంలోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. సోమవారం రాత్రి దేవేంద్రుడు, ఈశ్వరుడు మధ్య కల్యాణ రాయబారం ఘట్టం నడించింది. సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి దేవసేనను ఇచ్చి వివాహం జరిపించేందుకు దేవేంద్రుడు ఒప్పుకోవడంతో మంగళవారం ఉదయం కల్యాణం నిర్వహించారు. నూతన కల్యాణ మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్స విగ్రహాలను కొలువుదీర్చి శాస్త్రోక్తంగా కల్యాణం చేపట్టారు. గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు బాలచంద్రారెడ్డి ముఖ్యులుగా హాజరై కల్యాణాన్ని తిలకించారు. మయూర ఆగమశాస్త్ర ప్రకారం అర్చకులు మూలం భానుప్రకాష్ శర్మ కల్యాణం నిర్వహించారు. వేలాది మంది హజరై కల్యాణాన్ని తిలకించారు. దీంతో మల్లాం పురవీధులు భక్తజన సందడిగా మారాయి.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నాగలాపురం : పేదల ఆరోగ్యానికి రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఆకాంక్ష అని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టినట్లు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం నాగలాపురం మండలం సురుటుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 350 మందికి వైద్య నిపుణులు చికిత్సలు అందజేశారు. వైద్య పరీక్షలు, మందుల పంపిణీని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న ఆకాంక్షతో ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వచ్చిందని తెలిపారు. ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీని పునరుద్ధరించి తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో కూడా వర్తించేలా సీఎం చర్యలు తీసుకున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాగలాపురం మండల కన్వీనర్ అపరంజిరాజు, సర్పంచ్‌లు సుధ, కాంతమ్మ, ఎంపీపీ సింధు, జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, తహసీల్దార్ ప్రసన్న కుమార్, టీడీ ప్రేమ్ కుమార్, వైద్యాధికారులు రాజేష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వైద్య నిపుణులచే సేవలు

సత్యవేడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో వైద్య నిపుణులచే సేవలు అందిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలపారు. మండలంలోని రాచపాలెంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. సర్పంచులు రూబెన్(పెద్దీటిపాకం) గోవిందస్వామి(చిన్న ఈటిపాకం), ఎంపీటీసీ శెల్విలతో కలసి పీహెచ్‌సీ డాక్టర్లు గుణశేఖర్, లావణ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గైనకాలజిస్టు(స్త్రీల ప్రసూతి వైద్య నిపుణులు) మహాలక్ష్మి(రుయా), జనరల్ సర్జన్ శారద(రుయా), దాసుకుప్పం, పాండూరు పీహెచ్‌సీ వైద్యాధికారులు 14 రకాల వైద్య పరీక్షలు చేశారు. మొత్తం 524 మందికి సేవలు అందించారు. 105 రకాల మందులు పంపిణీ చేశారు.కంటి వెలుగు కింద 39 మందికి అద్దాలు అందజేశారు. తహసీల్దార్ జరీనా, ఎంఎల్‌పీహెచ్‌లు, ఏఎస్‌ఎంలు, ఆరోగ్య మిత్ర, ఎంఈఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సత్యవేడు : అద్దాలు అందజేస్తున్న వైద్య సిబ్బంది

బీఎన్‌కండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలోని వెస్టువరత్తూరు సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పీహెచ్‌సీ వైద్యాధికారి మాధవి అధ్వర్యంలో వైద్యులు రాజేష్, సుప్రియ, నాగమణి 403 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వృద్ధులకు కంటి పరీక్షలు చేసి అద్దాలు అందజేశారు. ఎంపీడీఓ నరసింహారావు, గ్రామ కార్యదర్శి, వలంటీర్లు, పాల్గొన్నారు.

తొట్టంబేడు మండలంలో..

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలోని ఇలగనూరులో జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవనాయుడు ప్రారంభించారు. వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు అందించారు. ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ సుబ్రమణ్యం నాయుడు, వైద్యులు హరిత, చంద్రశేఖర్‌రెడ్డి, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి మండలంలో..

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 456మంది పరీక్షలు చేయించుకున్నారు. వారికి మందులు పంపిణీ చేశారు. 60మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 33మందికి అద్దాలు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న 13మందిని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద నెట్‌వర్క్ ఆస్పత్రులకు రెఫర్ చేశారు. తహసీల్దారు ద్వారకనాథరెడ్డి, సర్పంచ్ లీలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శాంతి పాల్గొన్నారు.


బీఎన్‌కండ్రిగ : గాజుల పెళ్లూరులో..

రేణిగుంటలో..

రేణిగుంట: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరమని ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. రేణిగుంట సచివాలయం–2 పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. వైద్య శిబిరంలో రోగులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేశారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అద్దాలను అందజేశారు. జగనన్న ఆరోగ్య భీమా హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగేషం, వైద్యాధికారులు డాక్టర్ ఛత్రప్రకాష్‌రెడ్డి, నిర్మాలాదేవి, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.


రేణిగుంట : మాట్లాడుతున్న ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి

ఘనంగా అంజూరు జన్మదినం

- పలు సేవా కార్యక్రమాలు


అంజూరు శ్రీనివాసులకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు జన్మదిన వేడుకలను మంగళవారం అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద భారీ కేక్‌ను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కట్ చేశారు. శ్రీనివాసులుకు ఎమ్మెల్యే కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో బాలింతల సౌకర్యార్థం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాలుగు కూలర్లను అందజేశారు. ఆటో కార్మికులకు యూనిఫాం అందజేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్పీకర్ తమ్మినేని సీతారాం చేతులమీదుగా ఐదు వీల్ చైర్స్‌ను అందజేశారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు అంజూరు తారక శ్రీనివాసులను సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.